నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 20 జూన్ 2023 | TUESDAY, JUNE 20, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




కొండపాక: మన ఊరు-మనబడిలో భాగంగా ముస్తాబైన దుద్దెడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



# సర్కారు బడుల్లో సకల సౌలత్‌లు

**నాణ్యమైన విద్యకు కేరాఫ్ ప్రభుత్వ బడులు**

- 'మన ఊరు-మన బడి'తో వసతుల కల్పనకు శ్రీకారం
- మొదటి విడతలో జిల్లాలో 343 స్కూళ్లు ఎంపిక
- ముమ్మరంగా కొనసాగుతున్న పనులు
- ప్రారంభానికి సిద్ధంగా 32 పాఠశాలలు

మధ్య పేజీల్లో..

**సమైక్య రాష్ట్రంలో సర్కారు బడులంటే** అరకొర వసతులు.. ఇరుకైన తరగతి గదులు.. శిథిలావస్థలో ఉన్న భవనాలు దర్శనమిచ్చేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దింది. సర్కారు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'మనఊరు-మనబడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో రెండేండ్లుగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో మంగళవారం విద్యాదినోత్సవం నిర్వహించనున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను మామిడి తోరణాలు, పూలతో అందంగా అలంకరించారు. పాఠశాల, కళాశాలల్లో ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించి వందనం చేస్తారు. అనంతరం సభలు ఏర్పాటు చేసి విద్యారంగంలో సాధించిన ప్రగతిని ప్రజాప్రతినిధులు, అధికారులు వివరిస్తారు. 'మనఊరు-మనబడి' పాఠశాలలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభిస్తారు. పిల్లలకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తారు.

*– సిద్దిపేట అర్బన్, జూన్ 19*

**నేడు విద్యా దినోత్సవం**



సిద్దిపేట పట్టణంలోని నెం.1 ప్రాథమిక పాఠశాలకు సమకూర్చిన డ్యూయల్ డెస్క్‌లో కూర్చున్న విద్యార్థులు



అక్కన్నపేట: గౌరవెల్లి ప్రాజెక్టును పరిశీలిస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

3

# త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం

**ఈనెల 25 తర్వాత ఎప్పుడైనా ప్రోగ్రాం...**

- సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభం
- నెరవేరబోతున్న 50 ఏండ్ల కల
- ఇక మెట్టప్రాంతం సస్యశ్యామలం
- గండిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపడుతాం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే



సిద్దిపేట అర్బన్ పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

8

# యజ్ఞంలా మొక్కలు పెంచాలి

- సీఎం కేసీఆర్ చేపట్టిన మహాయజ్ఞంలో అందరూ పాల్గొనాలి
- జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- గజ్వేల్ అర్బన్‌పార్కులో మొక్కలు నాటిన ప్రముఖులు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**ప్రతిఒక్కరూ మొక్కల** పెంపకాన్ని యజ్ఞంలా చేపట్టాలని జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గజ్వేల్ అర్బన్‌పార్కులో సోమవారం వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం మహాయజ్ఞంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. తెలంగాణకు హరితహారంతో జిల్లాలో వన సంపద పెరిగిందన్నారు. హరిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలన్నారు. చేర్యాల మండలం ముస్త్యాలలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సిద్దిపేట ఆక్సిజన్ పార్కులో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట పట్టణ శివారులోని సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో సీపీ శ్వేత మొక్కలు నాటారు.

*– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 19*

**పండుగ వాతావరణంలో హరితోత్సవం**



గజ్వేల్ అర్బన్ పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు

# ఫిర్యాదులు పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్
- కలెక్టరేట్‌లో ప్రజావాణి
- అర్జీదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

8



ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్